# కోలాహలంగా దుర్గమ్మకు శోభాయాత్రలు

- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు
- హుజూర్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



గరిడేపల్లి మండలంలో శోభాయాత్రలో పాల్గొన్న ప్రజలు



హుజూర్‌నగర్ : దుర్గమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 25 : హుజూర్‌నగర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 14,15వ వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మలను బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిగా, నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, సబ్బండ వర్గాల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలు సిరి సంపదలు, పాడి పంటలతో ఆనందంగా ఉండాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి సీఎం కావాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ కేఎల్ఎన్‌రావు, దొంగరి మంగమ్మ వీరారెడ్డి, మహిళా నాయకురాలు షేక్ రహీమా పాల్గొన్నారు.

నేరేడుచర్ల / గరిడేపల్లి : నేరేడుచర్ల పట్టణంలోని విజయదుర్గ ఆలయం, శివాజీనగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గమ్మల శోభాయాత్ర బుధవారం ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల అనంతరం పూలమాలలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఎక్కించి మండల కేంద్రంలోని పురవీధుల్లో ఊరేగించారు. మహిళలు కోలాటాలు, డప్పు వాయిద్య కళాకారులు, విచిత్ర వేషధారణలు ధరించిన బృందాలు అమ్మవారి రథం ముందు నడిచి సందడి చేశారు. గరిడేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాల శోభాయాత్రను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాలను ప్రత్యేక అలంకరణలు చేసిన వాహనాలపై ఎక్కించి మేళతాళాలు, కోలాటాలు, భజనల మధ్య నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో గల చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమాల్లో ఆయా ఉత్సవ కమిటీల సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 28వ వార్డులో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహానికి బుధవారం మంగళవాయిద్యాల మధ్య శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వార్డు ఇన్‌చార్జి నెమ్మది ప్రకాశ్‌బాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



కోదాడ రూరల్ : 28వ వార్డులో



నడిగూడెం మండలంలో..



అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న గిరిజనులు

## అన్నదాన సత్రానికి భూమిపూజ

మఠంపల్లి, అక్టోబర్ 25 : మండలంలోని మట్టపల్లి పుణ్యక్షేత్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అన్నదాన సత్ర నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ జగన్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనులందరూ ఐక్యంగా ఉండి సమాజంలో ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగాలని సూచించారు. సత్రం నిర్మాణానికి గిరిజన కులస్తులందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సత్రం కమిటీ చైర్మన్, ప్రధాన కార్యదర్శి, వైస్ ప్రెసిడెంట్ బాణోతు జగన్, నగేశ్‌రాథోడ్, బాణావత్ వెంకటేశ్వర్లు, పాలకవీడు ఎంపీపీ భూక్య గోపాల్, మేళ్లచెరువు మాజీ ఎంపీపీ భూక్య జామాచోక్లానాయక్, గరిడేపల్లి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, నాగునాయక్, సర్పంచులు అజ్మీరా వెంకటేశ్వర్లునాయక్, లకావత్ సైదులునాయక్, కేళావత్ మధునాయక్, వన్యానాయక్, తులసీరాంనాయక్, భూక్య పాండునాయక్ పాల్గొన్నారు.



నేరేడుచర్లలో కేసీ గుప్తా ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

## కేసీ గుప్తా ఫ్లెక్సీకి నివాళి

నేరేడుచర్ల, అక్టోబర్ 25 : వాసవీ క్లబ్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన గుప్త వర్ధంతిని పురస్కరించుకుని నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో బుధవారం ఆయన ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతాకోటేశ్వర్‌రావు మాట్లాడుతూ సేవే పరమావధిగా వాసవీ క్లబ్ స్థాపించారన్నారు. ఒక్కడితో ప్రారంభమైన వాసవీ క్లబ్ నేడు దేశ విదేశాల్లో ప్రతి ఏడాది వేలాది కోట్ల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు గజ్జల కోటేశ్వర్‌రావు, ఈగ భాగ్యలక్ష్మి, పోలిశెట్టి అశోక్, కందిబండ శ్రీనివాస్‌రావు, మురారిశెట్టి రమేశ్, జూలరు అశోక్, నటరాజ్, గోపాలకృష్ణ, రవీందర్ పరమేశం పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**కావలెను**

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్ : 7995675525
NTW-315286

**కావలెను**

డెలివరి బాయ్స్ కావలెను. సొంత బైక్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండి నెలకు 19000/- నుండి 30000/- వరకు,
ఇన్‌సెంటీవ్స్ 6000 వరకు
అటెండెన్స్ బోనస్ 1000,
మొబైల్ అలెవెన్స్ 300,
పెట్రోల్ అలెవెన్స్ 1 కి.మీ. కి 2.50/- రూపాయలు
పనిచేయు ప్రదేశం: నకిరేకల్
సంప్ర॥ HR వినయ్, సెల్:9640048443.

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |




అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ పరమేశ్

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

నేరేడుచర్ల, అక్టోబర్ 25 : అసెంబ్లీ ఎన్నిక ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొనేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని ఎస్ఐ పరమేశ్ కోరారు. సమస్యాత్మక గ్రామంగా గుర్తించిన మండలంలోని మేడారంలో బుధవారం ఆయన రాజకీయ పార్టీలు, ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవలకు పోకుండా అందరూ ప్రశాంత వాతావరణంలో ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టాన్ని అతిక్రమిస్తే ఎంత పెద్దవారైన చర్యలు తప్పవన్నారు. ఏదైనా గొడవలు జరిగే అవకాశం ఉంటే ఒటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ స్వాతీమధు, వివిధ పార్టీల నాయకులు అరిబండి సురేశ్‌బాబు, అరిబండి సీతారామయ్య, కట్టా మధు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి'

చింతలపాలెం, అక్టోబర్ 25 : కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు మోర్తాల వెంకట్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వెల్లటూరు శివగంగ లిఫ్టు పైపుల మరమ్మతులు పూర్తవడంతో రైతులు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రైతుల సంక్షేమాన్ని ఆలోచించి, లిఫ్టు మరమ్మతులకు రూ. 1.12కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి మరమ్మతులు చేయించారన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ హయాంలో కాంట్రాక్టర్ల స్వార్థం, నిర్లక్ష్యం వల్ల పైప్‌లైన్లు మరమ్మతులకు గురవుతున్నాయన్నారు. ఇదే అదునుగా కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. దుష్ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు.



దివ్యాంగ దంపతులకు ఆర్థిక సాయం చేస్తున్న చలసాని ఫౌండేషన్ సభ్యులు

## చలసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నేరేడుచర్ల, అక్టోబర్ 25 : మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన దివ్యాంగులు కోట కరుణాకర్, శైలజ దంపతులకు చలసాని ఫౌండేషన్ అధినేత చలసాని రాజీవ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చలసాని శ్రీనివాస్‌రావు బుధవారం రూ.20వేల ఆర్థిక సాయమందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేశారు. వీరి వెంట జడ్పీటీసీ రాపోలు, కోడలి భాస్కర్‌రావు, నర్సయ్య, నాయకులు సత్తార్, వినోద్, వెంకన్న, నాగయ్య, మనోహర్, వినోద్ ఉన్నారు.